# నీ చుట్టూ చూడు

## కె.కె. రఘునందన్

నిరుద్యోగంలో వుక్కిరి బిక్కిరౌతున్న నేను- భృతికల్పించే నౌకరీ ఏదయినా దొరకదాన్న సముద్రమంతటి ఆశతో మద్రాను మహానగరం వచ్చి రోడ్లమ్మట తిరుగుతున్నాను.

విజయనగరం జిల్లాలో ఓ కుగ్రామం మాది. పేరుకి పెద్ద కుటుంబం అయినా పేదతనం- నాన్న బ్రతికుండగానే రౌరవాది నరకాలను చవి చూపించింది. మునలితనం మీదవడి కర్రవుల్ల కూడా లేవనెత్తలేని స్థితిలో వున్న నాన్నకు యింకా భారం కావడం ఒక బాధ్యతగల కొడుకుగా నా ధర్మం కాదు కాబట్టి మాకు ఏటా ఏటా వచ్చే తిండి గింజలు వారి పోషణకే వదిలి పెట్టి, నా దారి నేను చూనుకోదలచి అమ్మకి- నాన్న ఆరోగ్యం గురించి హెచ్చరించి మరీ వచ్చాను.

దారి ఖర్చులకని అమ్మ ప్రేమతో నాకు డబ్బులిచ్చింది. అవుప్పుడవుప్పుడు నాకు వచ్చిన కార్టూన్ పారితోషికాలు కూడా నాకాక్షణం ఎంతో వుపకరించినై.

చెప్పటం మరిచా! చిన్నవుప్పుడు ఏవేవో గీతలు గీకుతుంటే కాగితాలు ఖరాబు చేస్తావు తప్ప చదవవని కూతలేసేవాడు నాన్న- అమ్మమాత్రం నేగీసే గీతల్లో కళా ఖండాలను దర్శింతి మహాదానంగా ముచ్చట వడేది.

కృషి చేస్తే అందరికీ లభిస్తుంది డిగ్రీ. కానీ, ఈ ఆర్ట్ అన్న డిగ్రీమాత్రం దేవుడు ఛాన్సలర్ ఎవరికోగాని ప్రసాదించడు. అదనంగా నాకీ డిగ్రీ వున్నందుకు నిజంగా నాగ్గర్వమే!

ఏనాటికయినా ఆ వరమే నాకు నీడనిస్తుందని- ఇంత కూడు పెడుతుందని కూడా ధృఢ విశ్వాసముంది.

నేను మద్రాను వచ్చి వది రోజులయింది. ఆ సత్రంలో ఈ సత్రంలో గడువుకు వస్తున్నాను. ఇబ్బందిగానే వుంది మరి.

ఒకరోజు సత్రం గోడమీద బొగ్గు ముక్కతో ఏవో గీతలు గీస్తూ అందమైన ఆడబొమ్మ వేసాను. నాతోటి నివాసి ఒకాయన నన్ను ప్రశంసాపూర్వకంగా చూస్తూ ఆనందంగా కాగిలించుకున్నాడు. అతనికి కొద్దిగా తెలుగు తెలును. మద్రాను రాంగానే నేనెదుర్కొన్న తొలి సమన్య తమిళం రాకపోవటం. నాకు తెలిసిన భాషలేవీ పెద్దగా వుపకరించలేదు. అక్కడ వారదేంటో తమిళభాషా ప్రేమికులు. ఎంత ప్రేమోకాని మరో భాష మాట్లాడరు. మన ఆంధ్రులు మాత్రం ఎవడు ప్రవాసాంధ్రుడు వస్తాడా ఎప్పుడు తెలుగును విడిచి పెట్టేద్దామని ఎదురుచూస్తారు.

అతని స్వల్ప పరిజ్ఞానం మేర నాకర్థమయినదేమంటే- అతని పేరు కలైమణి. తనతో వస్తే ఏదో కంపెనీలో పని చూపిస్తాడుట.

వెళ్ళకపోవటమేం! వెళ్ళా!! దొరకటమైతే నౌకరీ దొరికింది. వారు అప్పగించిన వనివల్ల రోజు గడుస్తుంది. కాని హృదయం ఆ అనభ్యానికి నుతరాము అంగీకరించలేదు. భారత జాతికే వెన్నెతెచ్చే మహిళామణులను బట్టలిప్పేసి- విదేశాల్లో షేకుల పైశాచికానందం కోసం నిలువెత్తు చిత్రాలుగా అందివ్వాలట!!

ఛ! ఎంత నైచ్యం.

కడుపు కాలినా సరే నాకొద్దా రక్తపు కూడు!... ఆ వ్యభిచారంకి... తలొగ్గేది లేదు. కలైమణి నన్నొక వెర్రి వెంగళప్పలా చూసాడు. ఈ రోజుల్లో బ్రతకటం రాదన్నాడు. తమిళంలో ఏదో వాగుతుంటే నన్ను తిట్టాడనే అర్థమైంది. కాని నేనేమనలేదు.

తరువాత కొలదికాలం- నేను నిలద్రొక్కుకోటానికి పెద్ద పెద్ద సెంటర్స్‌లో నుద్దముక్కలతో బొమ్మలు వేసాను. వచ్చే డబ్బులు ఏ రోజుకారోజు నాకు ఆకలి తెలీకుండా కాపాడాయి. ప్రాచీన సంస్కృతులు-ప్రజల్లో ఆస్తికత పెంచే దేవుడి చిత్రాలు గీసాను. తైలవర్ణ చిత్రాలుగా వాటిని తీసుకెళ్ళి యింటింటికీ అమ్ముకున్నాను.

షాపులో కెళితే కిక్కురుమనకుండా నిర్ణీత ధరకే కొనుక్కుని వెళ్ళే జనం- నా దగ్గరమాత్రం గీజు బేరాలాడి తీసుకునే వారు. అదీ ఎంత కాలమో సాగలేదు.

మరల చెన్నపట్నం రోడ్ల సర్వేయర్నయ్యాను.

జీవితం ఆశనిరాశల నీడలలో విహరించ సాగింది. ఎప్పుడయినా బోర్ అనిపిస్తే మెరీనా బీచ్‌లో కాలక్షేపం చేస్తుండే వాడిని. అందమైన అమ్మాయిలు, అబ్బాయిలు.... జోడు వక్షుల్లా విచ్చలవిడిగా విహరిస్తుంటే నాలో అసూయపొగలా వ్యాపించేది. ఎవరయినా సరే బ్రతుకులో స్థిరపడితే కదా భోగభాగ్యాలు..?!

కాని నేనేమీలేని... ఈ మహానగరంలో ఎవరికీ ఏమీ కాని ఒంటరిని. ఇంత కళ చేతిలో వుండి, పలుకుబడి, పరపతి లేక నా గుర్తింపు అక్కడ నిర్వీర్యమైపోయింది.

ఆ రోజు కూడా గుండెలో గూడుకట్టుకున్న బాధతోనే యాంత్రికంగా ఇసుకలో బొమ్మలు గీస్తున్నాను. అప్పుడవుప్పుడు ఒకటీ, అర కెరటాలు నా ప్రతిభమీద వగ సాధింపు చర్యలా కలబడి చెదరగొడుతున్నాయి.


మరికొంత దూరంగా జరిగి మెత్తటి యినుకను చదును చేసి సరదాగా ఒక అందాల బొమ్మను గీసాను. గీతల్తో గమ్మత్తులు చేసి సౌందర్యవంతంగా రూపకల్పన చేస్తున్నది నేనేనా అన్న నివ్వెరపాటు నాలో!!

ఈ మహా నగరంలో ఒక్కరంటే ఒక్కరు గుర్తించరేం!! నా మదిలో ఆ తలపు వచ్చిన మరుక్షణమే ఒక ఆడగొంతు ఖంగుమంది. "మార్వెలెస్....మీరు ఆర్టిస్టా!! మీరు వేసినది యినుకలో అయిపోయింది. లేకపోతే హృదయానికి హత్తుకునేదాన్ని" ఆంగ్లంలో ప్రశంస.

"మీరు మెచ్చుకోవటం నా అదృష్టం!!" జవాబు యిచ్చాను.

"ఇంత మద్రాను వుండి మిమ్మల్ని గుర్తించలేదంటే నమ్మశక్యం కాలేదు." ఆ అందాల యింతి వినరలేదు.

అమె ఏదో షాపు ఓపెన్ చేస్తుందిట. అర్జంటుగా బోర్డ్ వ్రాయాలని చెప్పింది. అమె పేరు సుధారాణి. మారుతీ కారులో అమె వెంట



వాళ్ళాను.

ఎవ్వ్రడూ మళ్ళగట్లమీద... రోడ్లమ్మట మైళ్ళకు మైళ్ళు.. నడిచిన నాకు, పట్టు పరువుమీద పవళించిన సుతిమెత్తని అనుభూతి నన్ను మధురంగా స్పృశించింది.

ఆమె వ్రాసిచ్చిన తమిళ అక్షరాలను సుధారాణిగారు నాకు పెద్దపీట వేసారు. ఆ బోర్డ్ చాలామంది చూసారు. చుట్టుప్రక్కల నలుగురికీ నాలో కళాకారుడు పరిచయం అయినాడు. నాకిచ్చిన పైకం కంటే నా కళాకారుడిని రాబట్టడమే మహాద్భాగ్యంగా భావించాము.

నా బస అక్కడినుండి ఎత్తివేసే ముందర పొరుగాయన నన్ను కలిసాడు. ఆయనపేరు పొన్నుసామి.

"నాకో బోర్డు రాయాలి" అడిగాడు.

ఆవిడబోణీ బాగుందనుకున్నాను.

"ఎప్పటికొ్కావాలి."

"ఈ రాత్రికే"

ఒప్పుకున్నాను. ఆ రాత్రి భోజన వసతి సదుపాయం కల్పించాడు. ఎంత రాత్రయినా సరే నాకు పని అప్పగించకపోవటం చూసి వినుక్కుని పడుకున్నాను.

అర్ధరాత్రి కాబోలు నన్ను తట్టి లేపాడు. బద్ధకంగా లేచాను. నిన్నంతా శ్రమించి వ్రాయటం వల్ల నడుం విరిగినట్లు అయింది. తప్పక లేచి కూర్చున్నాను.

కాగితంపై ఏవో తమిళ అక్షరాలు వ్రాసిచ్చాడు. ఎక్కడ వ్రాయాలో అడిగా! గోడ చూపించాడు. ఒక గంటలో నా కార్యక్రమం పూర్తయ్యింది. నిన్న బోర్డును వ్రాసిన చేయి తన మెలకువను ఈసారి మరీ మెరిపించింది. నన్ను 'భేష్' అని పొగిడారాయన.

మరునాడు- నేను అక్కడినుండి బిచాణా ఎత్తేయటానికి సిద్ధమౌతున్నాను.

ఒకాయన వచ్చాడు.

"మీకు ఏమైనా వ్రాసిపెట్టాలా!"

"ఆ" తనతో రమ్మన్నారు.

వెంట నడిచాను. మొదట నేను వ్రాసిన షాపు బోర్డ్ చూపించి నువ్వు వ్రాసిందేనా అని సంజ్ఞ చేసాడు. తరువాత రాత్రి వ్రాసిన గోడవైపు

చూసి అదో అన్నాడు. రెండూ నేనేనని చెప్పి పొంగిపోయాను. చేతి బొటనవ్రేలు. చూపుడువ్రేలూ కలుపుతూ భేష్ అన్నట్లు ఆడిం చాడు.

ఆయనతోపాటు ఇంట్లోకి నడిచాడు.

లోనికి వెళ్ళాక తలుపులు వేసాడు. ఏదయినా రహస్య సమాచారం వ్రాయాలా ఏమిటీ? సందిగ్ధం!!

పైనున్న తువ్వాలు నడుంకి బిగించాడు. ఆయనేకాక నల్లమొద్దులా వున్న వాడొకడు అక్కడే బైఠాయించి వున్నాడు. "ఏ బోర్డ్‌మీద వ్రాయాలో యివ్వండి." అడిగాను- నా పని పూర్తి చేసుకుపోదామన్న ధ్యాసలో.

నిజంగానే యిచ్చాడు. కాని బోర్డ్ కాదు. ఒక కిక్కు... అలా కిక్కుమీద కిక్కు నా ఒంటిపై మేజిక్కు చేస్తూనే వున్నై. కన్ను వన్ను ఏకమైన దాకా నా ఎముకల సంఖ్య లెక్కపెడ్తునే వున్నారు.

తరువాత రోడ్డుమీద శవంలా....

అంత చక్కటి బోర్డ్‌లు వ్రాసినందుకు... నా ఒళ్ళు హూనం చేస్తారా?

నేను వ్రాసిన గోడదగ్గర జనం విరగబడి చూస్తున్నారు. వారందరితో ఎలుగెత్తి చెప్పాలనిపించింది. అంత అద్భుతంగా వ్రాస్తే అనవసరంగా కుళ్ళబొడిచారని.

అదరాబాదారాగా బయటికొచ్చి గోడకు సున్నం కొడ్తున్నాడు నన్ను చెడుగుడాడిన తుమ్మమొద్దు. జనాన్ని చెదర గొడ్తున్నాడు. జనమంతా వకవక నవ్వుకుంటూ

**నచ్చిందా**

పెళ్ళి చూపులకెళ్ళాడు ఓ కుర్ర డాక్టర్!

పెళ్ళి చూపులు కార్యక్రమం ముగిసింది.

"అమ్మాయి నచ్చిందా బాబూ!" అడిగాడు రామారావు.

"ఏ సంగతి 24 గంటల్లోగా చెబుతా!" అన్నాడు అలవాటుగ.

డా: ఆర్. విజయకుమార్,
రెడ్డిపాలెం.

**ఆఫీస్**

"మీ నాన్న మన పెళ్ళికి ఒప్పుకోలేదా— వతే రిజిస్టర్ మ్యారేజ్ చేసేసుకుందమా?" అడిగింది ప్రియురాలు ప్రియుడ్ని.

"కుదర్దు పద్మా! ఆ రిజిస్టర్ ఆఫీస్ రిజిస్ట్రార్ మా నాన్నే!" విచారంగా చెప్పాడు ప్రియుడు.

— ఏ. రమణకుమార్, వైజాగ్.

పోతున్నారు.

ఇదంతా మాయాబజార్‌లా వుంది. జంతర్ మంతర్‌లా తోస్తూంది.

ఒక వ్యక్తి నాచేత గోడమీద వ్రాయించడమేంటి! ఇంకో వ్యక్తి నన్ను ఫుట్‌బాల్ ఆడటమేంటి??

ఈ జనం... నవ్వులు...ఓహ్..

లేవబోయాను.... కరాత్‌మంది.

****************

కళ్ళు తెరిచా!

హాస్పిటల్ వాతావరణం. స్పృహ కోల్పోయిన నన్ను సుధారాణి గారు జాయిన్ చేసినట్లు అవగతమైంది.

"మీలో మహోన్నతమైన కళాకారుడింతటి నైచ్యానికి ఒడిగడతాడని అనుకోలేదు." ఆమె కూడా అసహ్యం వెలిగ్రక్కింది.

"ఏం చేసానని నన్నింతా చిత్రవధ చేస్తున్నారు." నాలో కళాకారుడు నేరం ఒప్పుకోనని మొండికేసాడు.

"నయం, చెయ్యో కాలో విరిగేలా కొట్టి వూరుకున్నారు. మర్డర్ చేసారు కాదు" అక్కసు కొద్దీ అంటున్నదామె.

"అబ్బ! నేనేం చేసానని?!" గింజుకున్నాను.

"ఏం చేసారా! మీకర్థమయ్యేలా చెబుతా! మీకు వ్రాయమని యిచ్చిన అక్షరాల నమూనా ఏది?" జేబులోంచి తీసి యిచ్చాను.

తిరిగి దాన్ని నాకు అర్థమైనట్లు వ్రాసి చూపించింది.

చదివా!


"రాధీ! ఈ రాత్రికి రా! అనుభవిస్తా!"

గుండె పగిలిపోయింది ఆ క్షణం.

"రాధిక ఎవరో తెలుసా! నిన్ను ఫుట్‌బాల్ ఆడిన వాడి గారాల పట్టి." దెప్పి పొడిచింది.

నాకు అసలు విషయం అవగాహన కొచ్చింది. వాడి శతృత్వానికి నన్నెలా పావుగా వాడుకున్నాడు...!? ఛ.... వీళ్ళా మనుషులు....!!

నా ఎదనిండా ఎనలేని ఏవగింపు....






**చీర**

"ఏమండీ! ప్రక్కింటి రాధ కట్టుకున్న చీర చాలా బావుంది కదా!"

"అవునవును చాలా బావుంది!"

"మరి నాకూ ఒకటి తెచ్చిపెట్టరూ!"

"మరి ముందే చెబితే రెండూ చీరలూ ఒకేసారి కొనేవాడినిగా!" పొరబాటున నిజం చెప్పేశాడు భర్త.

— సాయిగంగాధర్ చామర్తి.